ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా యధాతథంగా జరుగుతోందని ప్రభుత్వం ఈరోజు తెలియచేసింది.
2. పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం ప్రయత్నాల్లో భాగంగా ఈరోజు ఇరాన్, అమెరికా ప్రతినిధి బృందాలు ఇస్లామాబాద్ లో చర్చలు ప్రారంభిస్తున్నాయి.
3. పశ్చిమ బెంగాల్ లో శాసన సభ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది.
4. IPL క్రికెట్ టోర్నమెంట్ లో ఈరోజు ముల్లాన్ పూర్ లో జరుగుతున్న మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, పంజాబ్ కింగ్స్ కి 220 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది.

**INTER MINISTERIAL - WEST ASIA:**

దేశీయ ఎల్‌పిజి సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందని, నిన్న ఒక్కరోజే 51.5 లక్షలకు పైగా సిలిండర్లను పంపిణీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఎల్‌పిజి నిల్వలు పెంచడం, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిఘా చర్యలు కొనసాగుతున్నాయని పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. దీనిలో భాగంగా నిన్న దేశవ్యాప్తంగా 3400 చోట్ల దాడులు నిర్వహించారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన 214 ఎల్‌పిజి పంపిణీదారులపై జరిమానాలు విధించడమే కాకుండా, 55 పంపిణీ కేంద్రాలను సస్పెండ్ చేశాయి. ఫిబ్రవరి నెలలో రోజువారీ సగటు 77 వేలుగా ఉన్న 5 కిలోల free ట్రేడ్ ఎల్‌పిజి సిలిండర్ల అమ్మకాలు, నిన్న లక్షకు చేరుకున్నాయి. మార్చి 23 నుండి ఇప్పటివరకు విద్యార్థులు, వలస కార్మికులు సహా

ఇతర బలహీన వర్గాలకు 12 లక్షలకు పైగా 5 కిలోల ఎల్‌పిజి సిలిండర్లను విక్రయించారు. మార్చి నుండి సుమారు 4.15 లక్షల పిఎన్‌జి కనెక్షన్లకు గ్యాస్ సరఫరా ప్రారంభం కాగా, మరో 4.55 లక్షల మంది కొత్త కనెక్షన్ల కోసం నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకు 26 వేల కంటే ఎక్కువ మంది పిఎన్‌జి వినియోగదారులు MYPNGD.in వెబ్‌సైట్ ద్వారా తమ ఎల్‌పిజి కనెక్షన్లను వదులుకున్నారు. మరోవైపు, పశ్చిమ ఆసియా ప్రాంతంలో ప్రయాణించే భారతీయ నౌకలు నావికుల భద్రత కోసం ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, గత 24 గంటల్లో భారతీయ నౌకలకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని స్పష్టం చేసింది. సుమారు 20,400 మెట్రిక్ టన్నుల ఎల్‌పిజి లోడుతో, 24 మంది నావికులతో ప్రయాణిస్తున్న 'జగ్ విక్రమ్' అనే భారతీయ నౌక ఈరోజు హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ నౌక ఏప్రిల్ 15న ముంబై చేరుకుంటుందని భావిస్తున్నారువైమానిక మార్గాలు అందుబాటులో ఉన్న దేశాల నుండి విమాన సర్వీసులు యథావిధిగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 28 నుండి ఇప్పటివరకు సుమారు 8 లక్షల 71 వేల మంది ప్రయాణికులు ఈ ప్రాంతం నుండి భారతదేశానికి చేరుకున్నారు. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇప్పటివరకు 981 మంది విద్యార్థులు 662 మంది మత్స్యకారులతో సహా మొత్తం 2,225 మంది భారతీయ పౌరులను ఇరాన్ నుండి అర్మేనియా, అజర్బైజాన్ మీదుగా భారత కి పంపే ఏర్పాట్లు చేసింది.

NSD

**FUR. REV. DAY US IRAN TALK:**

పశ్చిమ ఆసియాలో శాశ్వత శాంతిని స్థాపించే లక్ష్యంతో అమెరికా ఇరాన్ దేశాల ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు ఇస్లామాబాద్‌లో ఈరోజు చర్చలు ప్రారంభించనున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రత్యేక విమానంలో ఇస్లామాబాద్ చేరుకుంది. ఈ బృందంలో ఉపాధ్యక్షుడితో పాటు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ ఉన్నారు; వీరు వాషింగ్టన్ తరపున ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు. పాకిస్తాన్‌కు బయలుదేరే ముందు వాన్స్ మాట్లాడుతూ... ఈ చర్చలు సానుకూలంగా జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ గనుక చిత్తశుద్ధితో చర్చలకు వస్తే,

అమెరికా ఖచ్చితంగా స్నేహహస్తం అందిస్తుందని, అయితే వారు నాటకాలడితే అమెరికా చర్చల బృందం అంత సానుకూలంగా ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ తరపున పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘర్ గాలిబాఫ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఉభయ పక్షాల మధ్య కుదిరిన ఒప్పందాల ప్రకారం లెబనాన్‌లో కాల్పుల విరమణ, ఇరాన్ స్తంభింపజేసిన ఆస్తుల విడుదల వంటి రెండు కీలక అంశాలు ఇంకా అమలు కాలేదని గాలిబాఫ్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. చర్చలు మొదలవ్వాలంటే ఈ రెండు షరతులు నెరవేరాలని ఆయన అన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధి హార్ముజ్ జలసంధి అంశాలపై దృష్టి సారించనున్నారు.

NSD

**EVE. WB-ELECTION CAMAPIGN:**

**పశ్చిమ** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారా స్థాయికి చేరుకుంది. అన్ని ప్రధాన పార్టీల అగ్రనేతలు జిల్లాలవారీగా భారీ ర్యాలీల్లో పాల్గొంటున్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కత్వా, జంగీపూర్, కుష్మండి ప్రాంతాల్లో మూడు బహిరంగ సభలను నిర్వహించారు. తృణమూల్ కాంగ్రెస్ అవినీతికి, దుష్పరిపాలనకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, బీజేపీ అధికారంలోకి వస్తే పారదర్శకమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉమ్మడి పౌర స్మృతి ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పిస్తామని మోదీ ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు, కేంద్ర మంత్రి అమిత్ షా బంకురాలో జరిగిన సభల్లో ప్రసంగించారు. కేంద్ర నిధులను మళ్లించినందుకు టీఎంసీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన అమిత్ షా, గిరిజన వర్గాల నిజమైన అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పశ్చిమ మిడ్నాపూర్ ఝర్‌గ్రామ్‌లలో మాట్లాడారు. ఎన్‌ఆర్‌సి మతపరమైన విభజన ద్వారా బెంగాల్‌ను విడదీయడానికి బీజేపీ కుట్ర చేస్తోందని ఆమె ఆరోపించారు.

NSD

**ECI- DELEGATES VISIT:**

అస్సాం, కేరళం, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల సందర్భంగా దేశ ఎన్నికల ప్రక్రియను 22

దేశాలకు చెందిన అంతర్జాతీయ ప్రతినిధులు ప్రశంసించారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఇంటర్నేషనల్ ఎలక్షన్ విజిటర్స్ ప్రోగ్రామ్ 2026'లో భాగంగా మొత్తం 38 మంది ప్రతినిధులు రెండు రోజుల పాటు భారతదేశంలో పర్యటించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగడం భారీ స్థాయిలో ఓటర్లు తరలిరావడం తమపై బలమైన ముద్ర వేసిందని ఎన్నికల సంఘం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంతటి భారీ స్థాయి ఎన్నికల నిర్వహణను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించినందుకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికల సరళిని, ఖచ్చితత్వాన్ని, ఓటర్ల భాగస్వామ్యాన్ని, ఈవీఎంల పనితీరును వారు అభినందించారు. అస్సాంలోని కామ్రూప్, కేరళలోని కొచ్చి, తిరువనంతపురంలోని పలు ప్రాంతాల్లో ప్రతినిధులు మాక్ పోలింగ్‌తో పాటు ఓటింగ్ ప్రక్రియను గమనించారు.

NSD

**TRIPURA-POLLING –TTAADC:**

త్రిపుర గిరిజన ప్రాంతాల స్వయంప్రతిపత్తి జిల్లా మండలి (TTAADC) ఎన్నికల పోలింగ్ రేపు జరగనుంది. మొత్తం 28 స్థానాలకు గానూ 1,257 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్ని కలు జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనురాగ్ సేన్ తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం 173 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 17న జరగనుంది.

NSD

**CHEETAH- BIRTH KUNO NATIONAL PARK:**

మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో భారత్‌లో జన్మించిన ఆడ చిరుత పులి (చీతా) అడవిలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. భారత చీతా సంరక్షణ ప్రయాణంలో ఈ పరిణామాన్ని ఒక చారిత్రాత్మక మైలురాయిగా కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అభివర్ణించారు. భారతదేశంలో జన్మించిన రెండో తరానికి చెందిన సుమారు 25 నెలల వయస్సు గల 'గామిని-KGP12' అనే ఆడ చిరుత, సహజ సిద్ధమైన పరిస్థితుల్లో విజయవంతంగా నాలుగు పిల్లలకు జన్మనిచ్చిందని యాదవ్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో

పేర్కొన్నారు. 2022లో 'ప్రాజెక్ట్ చీతా' ప్రారంభించిన తర్వాత అడవిలో చిరుత పిల్లలు పుట్టడం ఇదే తొలిసారి అని మంత్రి చెప్పారు. భారతీయ పర్యావరణ పరిస్థితులకు చిరుతలు అలవాటు పడుతున్న తీరుకు  నిరంతర శాస్త్రీయ యాజమాన్యం, సంరక్షణ ప్రయత్నాల విజయానికి ఈ పరిణామం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

NSD

**NIGERIA CONVICTS MILITANTS:**

నైజీరియా రాజధాని అబుజాలో ఈ వారం జరిగిన వరుస సామూహిక విచారణల అనంతరం, 386 మంది ఇస్లామిక్ మిలిటెంట్లకు శిక్ష పడింది. ఫెడరల్ హైకోర్టులో 500 కంటే ఎక్కువ కేసుల విచారణ జరిగిందని నైజీరియా అటార్నీ జనరల్ లతీఫ్ ఫగ్బేమి తెలిపారు. వీటిలో 386 మంది నిందితులు దోషులుగా తేలగా, ఎనిమిది మందిని విడుదల చేశారు, ఇద్దరు నిర్దోషులుగా విడుదలయ్యారు. 112 కేసులను తదుపరి దశకు వాయిదా వేశారు.

NSD

**IMD-WEATHER:**

రేపు అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో మెరుపులు, ఈదురు గాలులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. కొంకణ్, గోవా, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు వేడి తేమతో కూడిన వాతావరణం ఉండే అవకాశం ఉందని, ఇదే విధమైన పరిస్థితులు ఒడిశా, కోస్తా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత కర్ణాటకలో రేపటి వరకు కొనసాగవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది.

NSD

**IPL TARGET:**

ఐపిఎల్ క్రికెట్‌లో, న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్యఛేదనలో పంజాబ్ కింగ్స్ చివరి సమాచారం అందేసరికి **18.5** ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది.

NSD

**GAURAV EP I 11.4.26**

**INTER MINISTERIAL - WEST ASIA**

Government has said domestic LPG cylinder deliveries remain normal and over 51.5 lakh cylinders were delivered yesterday. In a statement, Petroleum and Natural Gas Ministry said enforcement actions continue across the country to curb hoarding and black marketing of LPG. More than 3400 raids were conducted across the country yesterday. PSU Oil Marketing Companies have strengthened surprise inspections and imposed penalties on 214 LPG distributorships and suspended 55 distributorships. About one lakh 5 Kg Free Trade LPG Cylinders were sold across the country against a daily average of 77 thousand in the month of February. Since 23rd March, more than 12 lakh 5-kg Free Trade LPG cylinders have been sold to students and vulnerable communities including migrant labourers.

Based on available inventory and scheduled LNG cargo arrivals, the overall gas allocation to fertilizer plants is being further enhanced by 5 percent to reach approximately 95 percent of their six-month average consumption. Since March, about 4.15 lakh PNG connections have been gasified and about 4.55 lakh additional customers have registered for new connections. Till date, more than 26 thousand PNG consumers have surrendered their LPG connections via MYPNGD.in website.

Meanwhile, necessary measures have been put in place to safeguard Indian vessels and seafarers operating in the West Asia region, by the Ministry of Ports, Shipping and Waterways. All Indian seafarers in the region are safe and no incident involving Indian-flagged vessels has been reported in the past 24 hours. The India-flagged LPG vessel Jag Vikram has safely crossed the Strait of Hormuz today.

The vessel is carrying approximately 20,400 MT of LPG cargo with 24 seafarers onboard. It is expected to arrive at Mumbai on 15th of April.

Across the region, Indian Missions and Posts remain in close contact with the Indian community, while continuing to provide assistance and issue necessary advisories for their safety and well-being. Flights continue to operate from countries where airspace remains open. Since 28th February, around 8 lakh 71 thousand passengers have travelled from the region to India. The Embassy of India in Tehran has so far facilitated movement of 2,225 Indian nationals from Iran to Armenia and Azerbaijan for onward travel to India. These include 981 Indian students and 662 Indian

fishermen.

**<><>Suparna/1759 hrs**

**BS DP-II 11.04.2026**

**FUR. REV. DAY US IRAN TALK**

**High level delegations of US and Iran are set to begin talks in Islamabad to establish lasting peace in West Asia.** A US government aircraft carrying a US delegation led by Vice President JD Vance landed in Islamabad. The delegation includes Vice President JD Vance, along with special envoy Steve Witkoff and adviser Jared Kushner, who are leading Washington's efforts at the talks.

Before he departed for Pakistan, Mr. Vance said he was looking forward to the negotiation, hoping that it would be positive. He said, if the Iranians are willing to negotiate in good faith, US is certainly willing to extend the open hand, but if they are going to try to play with US, then they are going to find that the negotiating team not that receptive.

Iran is represented by Parliament Speaker Mohammad Bagher Ghalibaf. In a social media post, Mr. Ghalibaf had said that two of the measures mutually agreed upon between the parties are yet to be implemented including a ceasefire in Lebanon and the release of Iran's blocked assets prior to the commencement of negotiations. He said, these two matters must be fulfilled before negotiations begin.

Talks are expected to focus on Iran's nuclear enrichment programme, ballistic missile development, and the Strait of Hormuz. The negotiations follow a two-week ceasefire window announced by the US President Trump. The strategic Strait of Hormuz remains a key point of tension. Iran is also seeking guarantees of a permanent end to hostilities, beyond the limited ceasefire framework currently on offer from the US. Tehran has proposed a 10-point framework calling for control over the Strait of Hormuz, withdrawal of US forces from regional bases, recognition of its right to enrich uranium, and an end to Israeli strikes on Hezbollah in Lebanon. US officials have said the proposal is not aligned with Washington's position, though President Trump has described it as a workable basis on which to negotiate. Washington had earlier circulated a 15-point proposal addressing nuclear and missile restrictions as well as maritime security.

**<><><>RR/PTI/CB/1328 Hrs**

**GAURAV: MEENU EP-I 11.04.2026**

**EVE. WB-ELECTION CAMAPIGN**

Campaigning for the state assembly elections in West Bengal has reached feverish pitch, with top leaders from all major parties addressing rallies across districts. Senior BJP leader and Prime Minister Narendra Modi held three rallies today in Katwa, Jangipur, and Kushmandi. He accused the Trinamool Congress of corruption and misrule, promising a transparent administration if BJP comes to power. Mr. Modi also pledged equal rights through a Uniform Civil Code.

Another Senior BJP leader Amit Shah addressed gatherings in Bankura. He promised a potato seed production center in Bishnupur, GI tags for Baluchari sarees and Panchmura terracotta horses, and criticized the TMC government for siphoning off central funds. Shah also vowed genuine development for tribal communities.

On the other hand, Chief Minister Mamata Banerjee spoke in West Midnapore and Jhargram. She accused BJP of plotting to divide Bengal through NRC and religious polarization. TMC general secretary Abhishek Banerjee joined rallies in Birbhum and a roadshow in East Burdwan.

CPI-M candidate Minakshi Mukherjee campaigned door-to-door in Uttarpara, while Srijan Bhattacharya addressed a rally in Sonamukhi, supporting party candidates. With election day approaching, the battle for Bengal intensifies as parties trade charges and promises across the state.

**<>Sandipon Dasgupta /Kolkata/MAIL/1724 HRS.**

**GAURAV EP-I**
**11.04.2026**

**ECI- DELEGATES VISIT**

International delegates from 22 countries have commended India's electoral process during Legislative Assembly Polls in Assam, Keralam and Puducherry. A total of 38 Delegates were on a two day visit to India as part of International Election Visitors' Programme 2026 organised by the Election Commission (ECI). In a statement, the ECI said that the seamless conduct of

polling and high voter turnout left a strong impression on the visiting teams. They expressed gratitude to the Election Commission for the opportunity to witness the scale and grandeur of election management and commended its commitment to transparency, inclusivity, and excellence. A Delegate from Croatia Branimir Farkas described the Election process as a festival of democracy observing the scale, precision and high voter participation. Another Delegate Abubakarr Mahmoud Koroma from Sierra Leone lauded the EVMs.

Delegates also reviewed CCTV control rooms monitoring 100 per cent webcasting of polling stations, calling it a strong pillar of transparency. The delegates observed mock polls and the actual voting process in areas including Kamrup in Assam, Kochi and Thiruvananthapuram in Kerala. They also visited media monitoring centres and noted the use of technology, including EVMs, drone-based surveillance and flying squads. Innovative initiatives like a Gen Z-themed polling booth in Kerala and a robot-assisted welcome system in Puducherry drew praise.

**<><>BHANU/ISHANI/1625 HRS**

**GAURAV: MEENU EP-I 11.04.2026**

**TRIPURA-POLLING -TTAADC**

Polling for the Tripura Tribal Areas Autonomous District Council (TTAADC) elections will be held tomorrow, with voting scheduled from 7:00 AM to 4:00 PM across 1,257 polling stations for 28 seats. State Election Commissioner Anurag Sen informed that all necessary preparations have been completed to ensure free, fair, and peaceful elections. He urged voters to exercise their franchise without fear or hesitation. A total of 173 candidates are contesting in the elections, with an electorate of 9,62,697 voters. The counting of votes is scheduled to take place on April 17.<>

**<>Nayan Kumar,Tripura, Agartala,MAIL,1603 HRS.**

**GAURAV EP-I 11.04.2026**

**CHEETAH- BIRTH KUNO NATIONAL PARK**

An Indian-born female cheetah has given birth to four cubs in the wild at Kuno National Park, Madhya Pradesh. Minister for Environment, Forest and Climate Change, Bhupender Yadav, has described the development as a

historic milestone in the country's cheetah conservation journey. In a social media post, Mr Yadav said that the female cheetah, Gamini-KGP12, aged about 25 months and part of the second generation born in India successfully delivered four cubs under natural conditions. The Minister highlighted that this is the first recorded birth in the wild since the launch of Project Cheetah in 2022. Mr Yadav noted that the development reflects the growing adaptation of cheetahs to Indian ecological conditions and underscores the success of sustained scientific management and conservation efforts. He said the achievement aligns with the core objectives of the programme, ensuring the survival and breeding of cheetahs in the wild. The Minister also lauded the dedication of wildlife managers, veterinarians, and field staff involved in the initiative.

**<><>BHANU/ISHANI/1757 HRS**

**GAURAV EP-II 11.04.2026**

**NIGERIA CONVICTS MILITANTS**

Nigeria has convicted 386 Islamist militants following a series of mass trials held this week in the capital Abuja. Nigeria's Attorney General Lateef Fagbemi said more than 500 cases were heard at the Federal High Court. Of these, 386 suspects were convicted, eight discharged, two acquitted, and 112 cases adjourned to the next phase. He added the next phase of the trials is expected to begin by the end of May. The trials, which began on Tuesday, are part of an ongoing judicial process launched in 2017 involving over 2,000 suspects linked to Boko Haram and Islamic State West Africa Province (ISWAP).

><>**RUPESH/NET/1641 HRS**

**BS DP-I 11.04.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Assam and Meghalaya tomorrow. The weather agency has said that Konkan, Goa, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal are likely to experience hot and humid weather today, while similar conditions are predicted over Odisha,

Coastal Andhra Pradesh and Coastal Karnataka till tomorrow. According to the IMD, thunderstorms accompanied with Lightning conditions are likely to prevail over Arunachal Pradesh during the next two to three days.

**<><>ROHAN/1309 HRS**

**GAURAV EP-II 11.04.2026**

**IPL TARGET**

In IPL Cricket, Sunrisers Hyderabad (SRH) have set a target of 220 runs for Punjab Kings (PBKS) in Mullanpur, New Chandigarh. Chasing the target, PBKS were ________ for ________ in _________ overs, when reports last came in. Put into bat, SRH scored 219 runs for the loss of six wickets in their allotted 20 overs. Abhishek Sharma led the charge with a blistering 74 off 28 balls, hitting eight sixes, while Heinrich Klaasen added 33 runs. In another match, Chennai Super Kings will take on Delhi Capitals at MA Chidambaram Stadium in Chennai this evening. The match is scheduled to begin at 7:30 PM.<><>**RUPESH/NET/1730 HRS**